క్లుప్తంగా

ఆత్మీయ కలయిక



ఆగిరిపల్లి: గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర అంగన్‌వాడీ విభాగ కార్యదర్శి అత్తి పార్వతి, సీతారాంపురం సర్పంచ్ అత్తి మురళి శుక్రవారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తనకు పార్టీ పదవి ఇచ్చినందుకు వైఎస్ జగన్‌కు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావుకు అత్తి పార్వతి కృతజ్ఞతలు తెలిపారు.

సుప్రీంకోర్టును ప్రశ్నించడం నియంతృత్వమే

నూజివీడు: దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నించడం నియంతృత్వ విధానాలకు అద్దం పడుతోందని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గవర్నర్ల అధికారాలపై నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ముస్లిం విద్యార్థులకు ప్రోత్సాహకాలు



ఆగిరిపల్లి: పదో తరగతి పరీక్షల్లో 500 పైగా మార్కులు సాధించిన నలుగురు ముస్లిం విద్యార్థులను శుక్రవారం ఆగిరిపల్లి మక్కా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించి, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో మక్కా మసీద్ కమిటీ కార్యదర్శి అబ్దుల్ హక్, మసీదు ఇమామ్ మకరం హుస్సేన్, వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు షేక్ సుభాని, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తే అద్భుతమే

- ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన గ్రంథివాని చెరువు
- రిజర్వాయర్‌గా మారిస్తే పుష్కలంగా సాగునీరు


చెర్వుమాధవరం గ్రంథివాని చెరువు

జి.కొండూరు: దశాబ్దాల క్రితం ప్రకృతి సహజ సిద్ధంగా చెర్వుమాధవరం గ్రంథివాని చెరువు ఏర్పడింది. వర్షం పడితే కొండలపై నీరు తప్ప చెరువుకు నీరొచ్చే మరో మార్గం లేదు. ఈ చెరువును నింపేందుకు పులివాగుపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు తప్ప ఎత్తిపోసేందుకు నీటి వనరుని చూపలేకపోయారు. గతేడాది వచ్చిన వరదలకు ఈ ఎత్తిపోతల పథకం కాస్తా ధ్వంసమైంది. పాలకులు కొద్దిపాటి శ్రద్ధ చూపి చెరువుకు నీటి సదుపాయాన్ని కల్పిస్తే రిజర్వాయర్‌గా మారి రైతులకు కాసులు కురిపించే అవకాశం ఉంది.

చుట్టూ కొండలతో..

చెర్వుమాధవరం గ్రామ రెవెన్యూ పరిధిలో చుట్టూ కొండలతో ఏర్పడిన గ్రంథివాని చెరువు విస్తీర్ణం 80ఎకరాలు కాగా అటవీ ప్రాంతంతో కలిపి 150 ఎకరాల వరకు ఉంటుంది. చెరువులోతు ఒక వైపు ఉన్న కట్ట అంచుకు 60అడుగులకు పైగా ఉంటుంది. ఇరిగేషన్ అధికారుల లెక్కల ప్రకారం ఈ చెరువు 12.644మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు నిల్వ కెపాసిటీతో ఉంటుంది. చెరువుకు ఒక వైపు ఉన్న కట్టకు కాంక్రీటు లైనింగ్ వేస్తే నీటి నిల్వ రెండు రెట్లు అధికంగా పెరుగుతుంది. ఈ చెరువు కింద సాగుభూమి 160ఎకరాలు ఆయకట్టుగా ఉంది.

రిజర్వాయర్‌గా మారిస్తే..


గ్రంథివాని చెరువును రిజర్వాయర్‌గా మార్చాలంటే సమీపంలో ఉన్న తారకరామా ఎత్తిపోతల పథకం నుంచి నీటిని తరలించడం ఒక్కటే మార్గం. చెర్వుమాధవరం పక్కనే ఉన్న గడ్డమణుగు గ్రామశివారు వరకు తారకరామా ఎత్తిపోతల పథకంలోని నాలుగవ పంపు హౌస్ ఉంది. అక్కడి నుంచి నీటిని పులివాగులోకి తరలించి, పులివాగు వద్ద ధ్వంసమైన ఎత్తిపోతల పథకాన్ని వాడుకలోకి తీసుకొస్తే గ్రంథివాని చెరువుకు పుష్కలంగా నీటి సరఫరా కొనసాగుతుంది. దీంతోపాటు కాల్వలను ఏర్పాటు చేస్తే రైతులకు సాగునీటి సమస్య తీరిపోతుంది. రిజర్వాయర్‌గా మారిస్తే సమీప గ్రామాలైన సున్నంపాడు, మునగపాడు, గడ్డమణుగు, జి.కొండూరు గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు పెరుగుతాయి.

ధ్వంసమైన ఎత్తిపోతల పథకం

గ్రంథివాని చెరువుకు నీటి వనరును కల్పించేందుకు చెర్వుమాధవరం సమీపంలో ఉన్న పులివాగుపై రూ. 1.30 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని 2018లో నిర్మించారు. అయితే వర్షాలు పడితే తప్ప నీరు ప్రవహించని పులివాగుపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించడంతో నిరుపయోగంగా మారింది. ఇటీవల వచ్చిన వరదలకు ఈ ఎత్తిపోతల పథకం కాస్తా ధ్వంసమైంది. దీనిని మరమ్మతులు చేపట్టేందుకు కూడా అధికారులు సాహసించలేదు.


వరదలకు ధ్వంసమైన చెర్వుమాధవరం ఎత్తిపోతల పథకం

నీటి సమస్య తీరుతుంది



వర్షాలు లేనప్పుడు బోర్లలో నీటి సమస్య వస్తుంది. గ్రంథివాని చెరువుకు నీటి సదుపాయం కల్పిస్తే చెరువు కింద ఆయకట్టుకు నీటి సమస్య తీరుతుంది. చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి.

–ఇరుగుల వసంతరెడ్డి, రైతు, మునగపాడు గ్రామం

రైతులకు మేలు



గ్రంథివాని చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే సాగునీటి సమస్య తీరుతుంది. చెరువును అభివృద్ధి చేస్తే నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎత్తిపోతల పథకం ద్వారా చెరువును నింపితే రైతులకు మేలు జరుగుతుంది.

–మండల శేషయ్య, రైతు, మునగపాడు గ్రామం

హెచ్‌ఐవీపై అవగాహన

ఆగిరిపల్లి: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సహకారంతో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆగిరిపల్లిలో శుక్రవారం కళాజాతా బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం సభ్యులు ఎయిడ్స్‌పై నాటిక ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైడ్స్ సేవా సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మి, కళాజాతా బృందం పాల్గొన్నారు.

పాత నేరస్తులు బైండోవర్

చాట్రాయి: నాటు సారా తయారు చేసే 16 మంది పాత నేరస్తులను తహసీల్దార్ గీత ఎదుట బైండోవర్ చేసినట్లు నూజివీడు ఎక్సైజ్ ఎస్‌ఐ మస్తానరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పోతనపల్లి తండాలో నిర్వహించిన దాడుల్లో ధారావతు మంగమ్మ ఇంటిలో నిల్వ ఉంచిన 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థినులు


విద్యార్థినులతో పీడీ నాగరాజు

ముసునూరు: రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో తమ విద్యార్థినులు సత్తా చాటి కృష్ణా జిల్లా జట్టును విజయ తీరాలకు చేర్చినట్లు రమణక్కపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం పీవీఎస్ రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు చిత్తూరులో జరుగుతున్న అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ అండర్–14 విభాగంలో రమణక్కపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఇందు ప్రియ, రమ్య, బ్లెస్సీ, హర్షిత గుంటూరు, అనంతపురం జట్లను 26/16, 28/08 స్కోర్లతో ఓడించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినులు, శిక్షణ ఇచ్చిన పీడీ డాక్టర్ వాకా నాగరాజును గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

దోమల నిర్మూలనతో డెంగీ అంతం


రమణక్కపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


నూజివీడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

ముసునూరు: డెంగీ వ్యాధిని అంతమొందించాలంటే దోమల నిర్మూలనకు కృషి చేయాలని వైద్యాధికారులు కరీముల్లా, షకీనా ఇవాంజిలిన్ పేర్కొన్నారు. జాతీయ డెంగ్ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పీహెచ్‌సీ వైద్యుల ఆధ్వర్యంలో రమణక్కపేట, ముసునూరుల్లో అవగాహన సభలు, ర్యాలీలు నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ దోమలు, ఈగలు, క్రిమి కీటకాలతో మానవ జీవితం దెబ్బతింటుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు మురళి, అర్జునరావు, పీహెచ్‌సీల సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

నూజివీడు: జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బంగినపల్లితోట అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దిగవల్లి, గొల్లపల్లి పీహెచ్‌సీల పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎం.యలమంద మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమలను నిర్మూలించాలని అన్నారు. డెంగీ జ్వరం వల్ల రక్తంలోని ప్లేట్‌లెట్స్ పడిపోతాయని, విపరీతమైన తలనొప్పి వస్తుందన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చాట్రాయి: చాట్రాయిలో జాతీయ డెంగీ దినోత్సవం శుక్రవారం జరిగింది. పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాసరెడ్డి, చనుబండ పీహెచ్‌సీ వైద్యులు దుర్గా ప్రసాదు, సీహెచ్‌ఓ రమణ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: డెంగీ వ్యాధిపై ఆగిరిపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యుడు జాస్తి జగన్మోహన్‌రావు, ఎంపీహెచ్‌ఈఓ రత్నబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సూర్యదేవర వెంకట వరప్రసాద్

ముసునూరు: కాంగ్రెస్ కమిటీ నియామకాల్లో భాగంగా కాట్రేనిపాడుకు చెందిన సూర్యదేవర వెంకట వరప్రసాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శుక్రవారం నియమితులయ్యారు. నూజివీడు నియోజకవర్గంలో మాజీ మంత్రి దివంగత పాలడుగు వెంకటరావుకు ముఖ్య అనుచరుడిగా ఉన్న ఆయనను మూడోసారి మండల అధ్యక్ష పదవికి ఎంపిక చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నూజివీడు: పట్టణంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఎ.సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అమ్మవారితోట, ఎంప్లాయీస్ కాలనీ, హనుమాన్‌జంక్షన్ రోడ్డు, రామాయమ్మరావు పేట, కోనేరు పేట, పాతపేట, చిన్న గాంధీబొమ్మ సెంటర్, కొప్పులవెలమ పేట, రైతు బజారు రోడ్డు, తిరువూరు రోడ్డు, ఆటోనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

రామలింగేశ్వరునికి రూ.3.41లక్షల ఆదాయం

కాచవరం(ఇబ్రహీంపట్నం): కాచవరం రామలింగేశ్వర స్వామివారికి చెందిన 21.74 ఎకరాల వ్యవసాయ భూములకు శుక్రవారం కౌలువేలం నిర్వహించగా రూ. 3.41 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేలంలో గ్రామానికి చెందిన అబ్బూరు వరప్రసాదరావు రూ. 1.80లక్షలు, కొండా అరవింద్ రూ. 1.61లక్షలకు దక్కించుకున్నారు. ఏడాది కాలం పాటు పాటదారులు స్వామివారి భూములు సాగు చేసుకోవచ్చని ఈఓ తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం



తిరువూరు: తమ పాఠశాలలో విద్యార్థులు చేరాలంటూ తిరువూరు మండలం గానుగపాడు జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం చేస్తున్నారు. పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రచారం చేస్తూ ఇంటింటికీ తిరిగి వివరిస్తున్నారు. గానుగపాడు, జీకొత్తూరు, చౌటపల్లి, చింతలపాడు, టేకులపల్లి, పల్లెర్లమూడి, చిక్కుళ్ళగూడెం గ్రామాల్లో గత 3 రోజులుగా ఈ మైకు ప్రచారం నిర్వహిస్తున్నారు.

తిరువూరులో 15 సెంటీమీటర్ల వర్షపాతం

తిరువూరు: తిరువూరు డివిజన్‌లో గురువారం రాత్రి భారీవర్షం కురిసింది. డివిజన్‌లోని 5 మండలాల్లో కలిపి 15.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. తిరువూరులో 4.8 మిల్లీమీటర్లు, గంపలగూడెంలో 56.2, విస్సన్నపేటలో 42.4, ఏకొండూరులో 6.4, రెడ్డిగూడెంలో 46.6 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

క్లుప్తంగా

దివ్యాంగులకు హాస్టల్ సౌకర్యం

జి.కొండూరు: విభిన్న ప్రతిభావంతులైన శారీరక, బధిర, దృష్టిలోపం ఉన్న బాలురుకి మూడవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకోవడానికి విజయవాడ పాయకాపురంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ రామకృష్ణనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన బాలురు గ్రామ పంచాయతీల కార్యదర్శులు, విద్యా సంక్షేమ సహాయకులు లేదా వసతి గృహం వార్డెన్ ఎన్ నాగస్వర్ణ ఫోన్ నంబరు 9618972097ను సంప్రదించాలని కోరారు. విద్యార్థులకు దుస్తులు, వసతి, నోట్ పుస్తకాలు, బెడ్డింగ్ మెటీరియల్, వైద్యం, సౌందర్య పోషణను ఉచితంగా అందిస్తారని వివరించారు.

కల్టివేటర్ అందజేత

జి.కొండూరు: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మండలంలోని పినపాక గ్రామానికి చెందిన నక్కనబోయిన సాంబయ్యకు ప్రభుత్వం నుంచి రాయితీపై వచ్చిన కల్టివేటర్‌ను మండల వ్యవసాయాధికారి రాం కుమార్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

మల్లేల(తిరువూరురూరల్): మండలంలోని మల్లేలలో రక్షిత మంచినీటి పథకం మోటార్లు చెడిపోవడంతో వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా గ్రామపంచాయతీ సర్పంచి వంగూరి మరియమ్మ చర్యలు చేపట్టారు. మంచి నీటి సరఫరాకు కొత్త మోటారు ఏర్పాటుచేశారు. తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని పంచాయతీ కార్యదర్శి రవికాంత్ గ్రామస్తులను కోరారు.

సుప్రీంకోర్టును ప్రశ్నించడం నియంతృత్వమే

నూజివీడు: దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నించడం నియంతృత్వ విధానాలకు అద్దం పడుతోందని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.హరినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గవర్నర్ల అధికారాలపై నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అభివృద్ధి చేస్తే అద్భుతమే

- ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడిన గ్రంథివాని చెరువు
- రిజర్వాయర్‌గా మారిస్తే పుష్కలంగా సాగునీరు


చెర్వుమాధవరం గ్రంథివాని చెరువు

జి.కొండూరు: దశాబ్దాల క్రితం ప్రకృతి సహజ సిద్ధంగా చెర్వుమాధవరం గ్రంథివాని చెరువు ఏర్పడింది. వర్షం పడితే కొండలపై నీరు తప్ప చెరువుకు నీరొచ్చే మరో మార్గం లేదు. ఈ చెరువును నింపేందుకు పులివాగుపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు తప్ప ఎత్తిపోసేందుకు నీటి వనరుని చూపలేకపోయారు. గతేడాది వచ్చిన వరదలకు ఈ ఎత్తిపోతల పథకం కూడా ధ్వంసమైంది. పాలకులు శ్రద్ధ చూపి చెరువుకు నీటి సదుపాయాన్ని కల్పిస్తే రిజర్వాయర్‌గా మారి రైతులకు కాసులు కురిపించే అవకాశం ఉంది.

చుట్టూ కొండలతో

చెర్వుమాధవరం గ్రామ రెవెన్యూ పరిధిలో చుట్టూ కొండలతో ఏర్పడిన గ్రంథివాని చెరువు విస్తీర్ణం 80ఎకరాలు కాగా అటవీ ప్రాంతంతో కలిపి 150 ఎకరాల వరకు ఉంటుంది. చెరువులోతు ఒక వైపు ఉన్న కట్ట అంచుకు 60అడుగులకు పైగా ఉంటుంది. ఇరిగేషన్ అధికారుల లెక్కల ప్రకారం ఈ చెరువు 12.644మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు నిల్వ కెపాసిటీతో ఉంటుంది. చెరువుకు ఒక వైపు ఉన్న కట్టకు కాంక్రీటు లైనింగ్ వేస్తే నీటి నిల్వ రెండు రెట్లు అధికంగా పెరుగుతుంది. ఈ చెరువు కింద సాగు భూమి 160ఎకరాలు ఆయకట్టుగా ఉంది.

రిజర్వాయర్‌గా మారిస్తే..


గ్రంథివాని చెరువును రిజర్వాయర్‌గా మార్చాలంటే సమీపంలో ఉన్న తారకరామా ఎత్తిపోతల పథకం నుంచి నీటిని తరలించడం ఒక్కటే మార్గం. చెర్వుమాధవరం పక్కనే ఉన్న గడ్డమణుగు గ్రామశివారు వరకు తారకరామా ఎత్తిపోతల పథకంలోని నాలుగవ పంపు హౌస్ ఉంది. అక్కడి నుంచి నీటిని పులివాగులోకి తరలించి, పులివాగు వద్ద ధ్వంసమైన ఎత్తిపోతల పథకాన్ని వాడుకలోకి తీసుకొస్తే గ్రంథివాని చెరువుకు పుష్కలంగా నీటి సరఫరా కొనసాగుతుంది. దీంతోపాటు కాల్వలను ఏర్పాటు చేస్తే రైతులకు సాగునీటి సమస్య తీరిపోతుంది. రిజర్వాయర్‌గా మారిస్తే సమీప గ్రామాలైన సున్నంపాడు, మునగపాడు, గడ్డమణుగు, జి.కొండూరు గ్రామాల పరిధిలో భూగర్భ జలాలు పెరుగుతాయి.

ధ్వంసమైన ఎత్తిపోతల పథకం

గ్రంథివాని చెరువుకు నీటి వనరును కల్పించేందుకు చెర్వుమాధవరం సమీపంలో ఉన్న పులివాగుపై రూ. 1.30 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని 2018లో నిర్మించారు. అయితే వర్షాలు పడితే తప్ప నీరు ప్రవహించని పులివాగుపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించడంతో నిరుపయోగంగా మారింది. ఇటీవల వచ్చిన వరదలకు ఈ ఎత్తిపోతల పథకం కాస్తా ధ్వంసమైంది. దీనిని మరమ్మతులు చేపట్టేందుకు కూడా అధికారులు సాహసించలేదు.


వరదలకు ధ్వంసమైన చెర్వుమాధవరం ఎత్తిపోతల పథకం

నీటి సమస్య తీరుతుంది



వర్షాలు లేనప్పుడు బోర్లలో నీటి సమస్య వస్తుంది. గ్రంథివాని చెరువుకు నీటి సదుపాయం కల్పిస్తే చెరువు కింద ఆయకట్టుకు నీటి సమస్య తీరుతుంది. చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి.

–ఇరుగుల వసంతరెడ్డి, రైతు, మునగపాడు గ్రామం

రైతులకు మేలు



గ్రంథివాని చెరువును రిజర్వాయర్‌గా మారిస్తే సాగునీటి సమస్య తీరుతుంది. చెరువును అభివృద్ధి చేస్తే నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎత్తిపోతల పథకం ద్వారా చెరువును నింపితే రైతులకు మేలు జరుగుతుంది.

–మండల శేషయ్య, రైతు, మునగపాడు గ్రామం

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జి.కొండూరు: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. వివరాలలోకి వెళ్తే.. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన పడిశాల రాము(45) కట్టుబడిపాలెం వద్ద ఉన్న హెచ్‌పీసీఎల్ కంపెనీలో పని చేస్తూ కుటుంబంతో జి.కొండూరులో ఉంటున్నాడు. ఈ నెల 13న మైలవరం వెళ్లేందుకు రాము తన స్కూటీపై జి.కొండూరు నుంచి బయలుదేరాడు. గ్రామ శివారులో స్కూటీ అదుపుతప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన రాముని విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాము మృతిచెందాడు. మృతుడుకి భార్య, ఒక కూతురు. భార్య మేరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

అకాల వర్షం.. అపార నష్టం

మైలవరం: అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం , మొక్కజొన్నలను రైతులు మైలవరంలోని మార్కెట్ యార్డులోని ప్లాట్‌ఫారమ్స్‌పై ఆరబెట్టుకుని, అమ్మకానికి సిద్ధం చేసుకున్నారు. పూర్తిగా ఆరి అమ్మకానికి సిద్ధంగా ఉన్న తరుణంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. అధికారులు ముందుగా కొనుగోలు చేసి ఉంటే తమకు ఈ దుస్థితి పట్టేది కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డులో రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం రాశులు, మొక్కజొన్న పూర్తిగా తడిసిపోయింది.


మైలవరం మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన ధాన్యం రాశి, బస్తాలు

డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ

తిరువూరు: జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తిరువూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి రేష్మాబేగం మాట్లాడుతూ దోమకాటుకు గురైన వారు డెంగీ, మలేరియా వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. సబ్‌యూనిట్ ఆఫీసర్ బాబు వలీ, సూపర్‌వైజర్ రవి, హెల్త్ విజిటర్ ఎస్‌కే ఆషా, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.


తిరువూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య, ఆశావర్కర్లు

నేర నియంత్రణ చర్యలపై ప్రచారం

ఇబ్రహీంపట్నం: ప్రజల్లో నేర నియంత్రణ చర్యలపై అవగాహనకు చేరువ వాహనం ద్వారా పోలీసులు ఇబ్రహీంపట్నంలో వీడియో ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. చదువుకునే బాలికలు ఎలా ధైర్యంగా ఉండాలి, ఇళ్లల్లో మహిళలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సమాజంలో ఎలా మెలగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. నివాస ప్రాంతాల మధ్య సంచరించే కొత్త వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి వివరాలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు చేరువ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


ఇబ్రహీంపట్నంలో చేరువ వాహనం ద్వారా ప్రదర్శిస్తున్న వీడియోను తిలకిస్తున్న స్థానికులు

బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థినులు

ముసునూరు: రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో తమ విద్యార్థినులు సత్తా చాటి కృష్ణా జిల్లా జట్టును విజయ తీరాలకు చేర్చినట్లు రమణక్కపేట జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం పీవీఎస్ రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు చిత్తూరులో జరుగుతున్న అంతర జిల్లాల రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ అండర్-14 విభాగంలో రమణక్కపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ఇందుప్రియ, రమ్య, బ్లెస్సీ, హర్షిత గుంటూరు, అనంతపురం జట్లను 26/16, 28/08 స్కోర్లతో ఓడించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినులు, శిక్షణ ఇచ్చిన పీడీ డాక్టర్ వాకా నాగరాజును గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థినులతో పీడీ నాగరాజు

రామలింగేశ్వరునికి రూ.3.41లక్షల ఆదాయం

కాచవరం(ఇబ్రహీంపట్నం): కాచవరం రామలింగేశ్వర స్వామివారికి చెందిన 21.74 ఎకరాల వ్యవసాయ భూములకు శుక్రవారం కౌలువేలం నిర్వహించగా రూ. 3.41 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేలంలో గ్రామానికి చెందిన అబ్బూరు వరప్రసాదరావు రూ. 1.80లక్షలు, కొండా అరవింద్ రూ. 1.61లక్షలకు దక్కించుకున్నారు. ఏడాది కాలం పాటు పాటదారులు స్వామివారి భూములు సాగు చేసుకోవచ్చని ఈఓ తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం



తిరువూరు: తమ పాఠశాలలో విద్యార్థులు చేరాలంటూ తిరువూరు మండలం గానుగపాడు జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం చేస్తున్నారు. పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, విద్యార్థులు సాధించిన ప్రగతిని ప్రచారం చేస్తూ ఇంటింటికీ తిరిగి వివరిస్తున్నారు. గానుగపాడు, జీకొత్తూరు, చౌటపల్లి, చింతలపాడు, టేకులపల్లి, పల్లెర్లమూడి, చిక్కుళ్లగూడెం గ్రామాల్లో గత 3 రోజులుగా మైకు ప్రచారం నిర్వహిస్తున్నారు.

తిరువూరులో 15 సెంటీమీటర్ల వర్షపాతం

తిరువూరు: తిరువూరు డివిజన్‌లో గురువారం రాత్రి భారీవర్షం కురిసింది. డివిజన్‌లోని 5 మండలాల్లో కలిపి 15.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. తిరువూరులో 4.8 మిల్లీమీటర్లు, గంపలగూడెంలో 56.2, విస్సన్నపేటలో 42.4, ఏకొండూరులో 6.4, రెడ్డిగూడెంలో 46.6 మిల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు శుక్రవారం తెలిపారు.